
www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
గురువారం
03-04-2025
సంపుటి : 01 | సంచిక : 328 | పేజీలు : 13 | వెల : 5/-
తెలంగాణ / ఆంధ్రప్రదేశ్

V3 NEWS



డా॥ కాచం సత్యనారాయణ
CMD



## లోక్‌సభ ముందుకు
# వక్ఫ్ బిల్లు

- నిరసనల నడుమ ప్రవేశపెట్టిన కిరణ్ రిజిజు
- బిల్లుపై విస్తృతంగా చర్చ జరిపాం
- జేపీసీకి బిల్లుపై 96 లక్షల విజ్ఞప్తులు అందాయి
- బిల్లు గురించి విపక్షాలు వందతులు ప్రచారం చేశాయి
- బిల్లులోని లేని అంశాలను లేవనెత్తి ప్రజలకు తప్పుదోవ పట్టించారు
- వక్ఫ్ చట్ట సవరణలపై ప్రజల అనుమానాలను నివృత్తి చేస్తాం
- మసీదుల నిర్వహణపై ఈ చట్టం ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపదు
- కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కీలక వ్యాఖ్యలు
- వక్ఫ్ బిల్లుపై వాడివేడిగా చర్చ..
- హోంమంత్రి కీలక వ్యాఖ్యలు!
- వక్ఫ్ బోర్డులో కలెక్టర్‌కు చోటు కల్పించడాన్ని పూర్తిగా సమర్థించిన అమిత్‌షా

**వక్ఫ్ బోర్డులో కలెక్టర్‌కు చోటు కల్పించడాన్ని పూర్తిగా సమర్థించిన అమిత్‌షా**

**వివాదాస్పద వక్ఫ్ (సవరణ) బిల్లు లోక్‌సభ ముందుకువచ్చింది. ఈ బిల్లుకు వ్యతిరేకంగా విపక్షాలు ఆందోళన చేపట్టాయి. వారి నిరసనల నడుమ బుధవారం మధ్యాహ్నం కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై రిజిజు చర్చ చేపట్టారు. దాదాపు 8 గంటల పాటు చర్చ జరిపిన అనంతరం ఓటింగ్ నిర్వహించనున్నారు. ఈ బిల్లును ఆమోదింపజేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం పట్టుదలతో ఉండగా విపక్షాలన్నీ వ్యతిరేకిస్తున్నాయి.**

**ఢిల్లీ :** వివాదాస్పద వక్ఫ్ (సవరణ) బిల్లు ఎట్టకేలకు లోక్‌సభకు చేరింది. ఈ మేరకు బుధవారం మధ్యాహ్నం కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లును సభలో బిల్లును ప్రవేశపెట్టారు. బిల్లు ఆమోదానికి లోక్‌సభలో సంఖ్యాబలం 272 కాగా.. ఎన్డీఏ బలం 298, విపక్ష పార్టీ సంఖ్యా బలం 233, ఇతరులు 11 ఉంది. ఈ సందర్భంగా వక్ఫ్ బిల్లుపై కిరణ్ రిజిజు మాట్లాడతూ.. కేబినెట్ ఆమోదం తరువాతే బిల్లును సభలో ప్రవేశపెట్టామని అన్నారు. బిల్లుపై కూడా విస్తృతంగా చర్చ జరిపామని తెలిపారు. జేపీసీకి బిల్లుపై 96 లక్షల విజ్ఞప్తులు అందాయని అన్నారు. బిల్లు గురించి విపక్షాలు వందతులు ప్రచారం చేశాయని ఆరోపించారు. బిల్లులోని లేని అంశాలను లేవనెత్తి ప్రజలకు తప్పుదోవ పట్టించాయని కామెంట్ చేశారు.

లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లు.. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కీలక వ్యాఖ్యలు మైనారిటీల్లో అసవసర భయాలను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. సవరణ బిల్లుతో ముస్లింలకు ఎలాంటి నష్టం ఉండబోదని స్పష్టం చేశారు. వక్ఫ్ చట్ట సవరణలపై ప్రజల అనుమానాలను నివృత్తి చేస్తామని అన్నారు. యూపీఏ అధికారంలో ఉంటే ఢిల్లీలోని కీలక స్థలాలు వక్ఫ్ సొంతం అయ్యేవని తెలిపారు. విలువైన ప్రభుత్వ ఆస్తులను వక్ఫ్‌కు కాంగ్రెస్ కట్టబెట్టిందని అన్నారు. మసీదులు నిర్వహణపై ఈ చట్టం ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపదని కిరణ్ రిజిజు పేర్కొన్నారు. పారదర్శకత పెంచేలా...

మిగతా2లో...

## బీసీలను బలపర్చాలనే
# ఆలోచనకు బిజెపి వ్యతిరేకం

- బీసీల గొంతు వినిపించడానికే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశాం
- జనాభా ఎంతో తెలియకుండా రిజర్వేషన్లు ఇవ్వడానికి లేదని కోర్టులు చెప్పాయి
- స్థానిక సంస్థలు, చట్ట సభల్లో రిజర్వేషన్లు కావాలంటే జనాభా తేలాలి
- దామాషా ప్రకారం నిధులు, నియామకాలు చేపట్టాలనేది మా పార్టీ నిర్ణయం
- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి



**ఢిల్లీ:** బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్‌మంతర్ వేదికగా బీసీ సంఘాల ధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "బీసీల గొంతు వినిపించడానికే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశాం. జనాభా ఎంతో తెలియకుండా రిజర్వేషన్లు ఇవ్వడానికి లేదని కోర్టులు చెప్పాయి. స్థానిక సంస్థలు, చట్ట సభల్లో రిజర్వేషన్లు కావాలంటే జనాభా తేలాలి. జనగణనతో పాటు కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. దామాషా ప్రకారం నిధులు, నియామకాలు చేపట్టాలనేది మా పార్టీ నిర్ణయం. బీసీలను బలపర్చాలనే ఆలోచనకు బిజెపి వ్యతిరేకం. బీసీల లెక్కలు తేల్చాల్సి వస్తుందని 2021 జనాభా లెక్కలను వాయిదా వేశారు. జనగణనతోపాటు కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఆ నివేదిక ప్రకారమే రిజర్వేషన్లు అమలు చేయాలి" అని సీఎం అన్నారు.

## కంచ గచ్చిబౌలి భూముల్లో
# పనులు ఆపాలి

- హెచ్‌సీయూ విద్యార్థుల పిల్‌ను విచారించిన హైకోర్టు
- ఏప్రిల్ 3 వరకు ఆపాలని ఆదేశాలు



**విశ్వంభర, హైదరాబాద్:** నగరంలోని కంచ గచ్చిబౌలి భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై తెలంగాణ హైకోర్టులో వాదనలు కొనసాగాయి. వాదనలు విన్న ధర్మాసనం.. కంచ గచ్చిబౌలి భూముల్లో ఏప్రిల్ 3 (గురువారం) వరకు పనులు ఆపాలని ఆదేశించింది. పిటిషన్‌పై తదుపరి విచారణను ఏప్రిల్ 3వ తేదీకి వాయిదా వేసింది.


కంచ గచ్చిబౌలి భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై ఉన్నత న్యాయస్థానంలో వాదనలు కొనసాగాయి. హైదరాబాద్ సెంట్రల్..

మిగతా2లో...

## నాలుగేళ్లు స్పీకర్ చర్యలు తీసుకోకపోయినా
# చూస్తూ ఉండాల్సిందేనా?


- ప్రశ్నించిన సుప్రీంకోర్టు
- కోర్టులు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరిస్తాయన్న జస్టిస్ బీఆర్ గవాయ్

2



# మై హోం పైకి బుల్డోజర్లు పంపే దమ్ముందా..?

- ఆగ్రూప్ ఛైర్మన్ బీజేపీతో ఉన్నారు
- ఆయన ప్రధాని పక్కన కూర్చుంటారు
- అలాంటి పెద్ద వ్యక్తి మీదికి హైడ్రా బుల్డోజర్లు పంపాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఛాలెంజ్
- కోల్డ్ స్టోరేజీకి బీసీ బిల్లు పంపే కుట్ర..
- ఖర్గే, రాహుల్ ఎందుకు హాజరుకాలేదు?..
- ప్రభుత్వాన్ని నడపలేని స్థితిలో రేవంత్ : ఎమ్మెల్సీ కవిత



**విశ్వంభర, హైదరాబాద్ :** మై హోం గ్రూప్‌నకు బీఆర్ఎస్ హయాంలో సెంట్రల్ యూనివర్సిటీ భూములు అప్పగించారనే ఆరోపణ మిలీనియం జోక్ అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలు నిజమే అయితే మై హోం గ్రూప్ పైకి బుల్డోజర్లు పంపే దమ్ము..

మిగతా2లో...

# మార్పునకు నిదర్శనం రేవంత్ ప్రభుత్వం

- పామాయిల్ పంటకు ఏడాదిలో రూ. 8500 పెంచాం
- ఈ ఘనత మా సర్కార్‌కే దక్కుతుంది
- గతం కంటే సాగు విస్తీర్ణం పెరిగింది
- అంచనాలకు మించిన దిగుబడులు వచ్చాయి
- అన్ని పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేశాం
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** రాష్ట్రంలో మార్పుకు నిదర్శనం రేవంత్ ప్రభుత్వమని, పామాయిల్ పంటకు ఏడాదిలో రూ. 8500 పెంచిన ఘనత తమ సర్కార్‌కే దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పేర్కొన్నారు. గతం కంటే సాగు విస్తీర్ణం పెరిగిందని, అంచనాలకు మించిన దిగుబడులు, అన్ని పంటలను మద్దతు..

మిగతా2లో...

## అమీన్‌పూర్ చిన్నారుల హత్యకేసులో కీలక మలుపు

- ప్రియుడిని వివాహం చేసుకోవాలని.. ముగ్గురు పిల్లలను చంపిన కన్నతల్లి
- వివాహేతర సంబంధం కారణంగానే హత్యలు చేసిన రజిత
- పిల్లలను గొంతు నులిమి చంపినట్లు విచారణలో అంగీకరించిందని వెల్లడించిన పోలీసులు
- మీడియాకు వెల్లడించిన ఎస్పీ పరితోష్ పంకజ్

2



## అధికారులకు
# భయం, భక్తీ లేవు

- అవి రెండూ ఏ ఒక్క అధికారికి ఉన్నట్టు కనిపించడం లేదు
- కొంతమంది అధికారులు నా నిర్ణయాలను పాటించడం లేదు
- మంత్రి జూపల్లి ఆగ్రహం

2





2

## బఫర్‌జోన్‌లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దు

- 50నుంచి 100మీటర్ల వరకు కొత్తగా ఎలాంటి అనుమతులు ఇవ్వరాదు
- మూసీ పరిసరాల్లో నిర్మాణాలపై తెలంగాణ సర్కార్ కీలక ఉత్తర్వులు
- నలుగురు సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటు

## ఎల్ఆర్ఎస్ రాయితీ
# గడువు పొడిగింపు

- ఏప్రిల్ 30 వరకు పొడగిస్తూ నిర్ణయం
- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

2

